

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కార్మిక హక్కులను కాలరాసేవిధంగా ఉన్న లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని ముమ్మిడివరం నగర పంచాయతీ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 20 నుండి మూడు రోజులపాటు జరిగే దేశ వ్యాప్త సమ్మెకు సంఘం పూర్తి మద్దతునిస్తుందని సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా మంగళవారం కమిషనర్ ఛాంబర్ నందు కమిషనర్ రవి వర్మ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సార్వత్రిక సమ్మె కాలంలో మూడు రోజులపాటు తాగు నీరు , వీధి దీపముల నిర్వహణ నిలుపుదల చేస్తామని డిమాండ్స్‌లో తెలిపారు. సమ్మె నోటీసులు ఇచ్చిన వారిలో ఎం శ్రీనివాస రావు, రమేష్,ప్రదీప్, రామరాజు, ఎన్ అజయ్, అరుణ పాల్గొన్నారు.

మరో లక్ష టన్నుల కొనుగోలుకు అనుమతి

జెసి టి.నిషాంతి వెల్లడి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గతంలో ఇచ్చిన రెండు లక్షల మెట్రిక్ టన్నుల టార్గెట్‌కు అదనంగా మరో లక్ష మెట్రిక్ టన్నులు ధాన్యం రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసిందని జెసి టి.నిషాంతి వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లా డుతూ ప్రస్తుత రబి సీజన్లో ఆశించిన ఉత్పత్తులలో 34 శాతం మేర అనగా రెండు లక్షల మెట్రిక్ టన్నుల మాత్ర మే టార్గెట్ ను ప్రభుత్వం నిర్దేశించారన్నారు. ఈనెల ఐదో తేదీన కాకినాడ లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహణ తీరు సమీక్షలో రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వారికి జిల్లా యంత్రాంగం మిల్లర్లు టార్గెట్ పెంచాలన్న అభ్యర్థన మేరకు అదనంగా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఆమోదించారని తెలిపారు. ఈ టార్గెట్ లో 40 వేల మెట్రిక్ టన్నులు బాయిల్ రైసు,6 0 వేల మెట్రిక్ టన్నులు రా రైస్ సేకరించాలని లక్ష్యంగా నిర్దే శించారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఒక లక్ష, 2 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి 24 గంటల లోపు ధాన్యం సొమ్ములు రైతు ఖాతాకు జమ చేస్తామన్నారు. మిల్లర్లకు బ్యాంకు గ్యారంటీలను కూడా 1:2 గా తగ్గించిందన్నారు. ఉదా హరణకు ఒక రూ.కోటి బ్యాంకు గ్యారంటీ ఇస్తే రూ.2 కోట్ల మేర ప్రభుత్వ పరంగా మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేసుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు దృష్టి లో పెట్టుకుని రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. రైతులు కూడా వాతావరణ హెచ్చరికలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట అకాల వర్షాలకు తడిసిపోయి ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా రైతు సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా ఇబ్బందులు సమస్యలు సందేహాలు ఉన్నట్లయితే జిల్లా స్థాయిలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 83094 32487, 94416 92275 సంప్రదించి నివత్తి చేసుకొని పరిష్కార మార్గాలు పొందాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి తేమ శాతం 17 గా ఉంటే కనీస గిట్టుబాటు ధరను చెల్లిస్తారని, 18 శాతం ఉంటే ఒక కేజీ, 19 శాతం ఉంటే 2 కేజీలు, 20 శాతం ఉంటే 3 కేజీలు, 21శాతం ఉంటే 4 కేజీలు, 22 శాతం ఉంటే 5 కేజీలు, 22శాతం కన్నా తేమ శాతం ఎక్కువ ఉన్న ఐదు కేజీలు మాత్రమే తరుగులను విధించాలని మిల్లర్లను ఆదేశించామన్నారు. బొండాలు రకానికి బహిరంగ మార్కెట్లో డిమాండ్ ఉందన్నారు. రైతు సేవా కేంద్రాల గ్రామ వ్యవ సాయ సహాయకులు ద్వారా ధాన్యం పండించిన రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడం జరుగుతోందన్నారు. గతంలో దీపం-1 పథకం కింద ప్రభుత్వం ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేదని ప్రస్తుతం దీపం-2 కింద నాలుగు మాసాలకు ఒక సిలిండర్ ను ఉచితంగా అందిస్తోందని ఈ విధంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి అందించడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు తమ పర్యటనలలో ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. దీపం-2 కింద ప్రస్తుతం రెండవ దశ కొనసాగుతుందని రెండో సిలిండర్ పొందేందుకు ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆసుపత్రి సేవలు, పిజిఆర్ఎస్ అర్జీలు పరిష్కార నాణ్యత ఉచిత సిలిండర్ల పంపిణీ వంటి సంక్షేమ పథకాల సంతృప్తి స్థాయిలను ఐవిఆర్ఎస్ పోర్టల్ ద్వారా లబ్ధిదారుల నుంచి ప్రభుత్వం కోరుతోందని ఆ దిశగా సంతృప్తి స్థాయిలను మెరుగుపరుస్తూ జిల్లాను సంక్షేమ పథకాల అమలులో ముందంజలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ఉదయ భాస్కర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కుమారి ఎం.బాల సరస్వతి, అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి



సమావేశంలో పాల్గొన్న వివిధ ప్రజాసంఘాల, యుటిఎఫ్ నాయకులు

బాలలే సమసమాజ నిర్మాతలు

ప్రజా సంఘాలు, యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం

బాలలను సమసమాజ నిర్మాతలుగా తయారుచేయడమే లక్ష్యమని ప్రజా సంఘాల నాయకులు, యుటిఎఫ్ నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో అన్నారు.వ ంగళవారం యుటిఎఫ్, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, జెవివి, కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు ,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంటివి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లా డుతూ పాఠశాలల సెలవులు అనంతరం విద్యార్థుల ంతా ఇంటి దగ్గరే ఉండి సెల్ ఫోన్లకు, టివిలకు బానిసలు అయ్యి చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. విద్యార్థులను సమ సమాజ నిర్మాతలుగా తయారు చేయడమే లక్ష్యంగా అందరూ కషి చేయడం ప్రస్తుత సమాజానికి అవసరమని అన్నారు. ఐద్వా జిల్లా నాయకురాలు డి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ రకరకాల భావజాలాలు విద్యార్థుల మెదడుల్లో చొప్పించ బడుతున్నాయన్నారు. సైన్స్ ఆధారిత సమాజాన్ని నిర్మించే దిశగా విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దేటువంటి బాధ్యత ప్రజాతంత్ర శక్తులపైనా ఉందన్నారు. తల్లిదండ్రులు కూడా ఆ బాధ్యత తీసుకోవాలని అన్నారు .అందులో భాగంగా ఈ జిల్లాలో బాలల రంగంలో కృషి చేయడం ద్వారా సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నామని వారు పేర్కొ న్నారు. అమలాపురం ముమ్మిడివరం, ఐ.పోలవరం, రాజోలు అల్లవరం తదితర ప్రాంతాల్లో సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తు న్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. సమ్మర్ క్యాంపుల్లో సైన్స్, మ్యాథ్స్, డ్రాయింగ్ అండ్ క్రాఫ్ట్ ఓరిగామా తదితర అంశాల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, కార్య కర్తలు బేతినీడి శ్రీనివాసరావు, జివి.రమణ, సిహెచ్ కేశవరావు, శివకుమార్, జివి.రమణ, చంద్రకళ, టి.నాగవరలక్ష్మి, జి.దుర్గాప్రసాద్, పి.మురు గేశ్వర రావు, కాశీ, పి.శివ, కె.శంకర్, బి.దిలీప్, జి.దైవకృప, పి.అమూల్య, సత్యవేణి, ఎస్.సత్య, బిఎన్.వెంకటేశ్వర్లు కారెం వెంకటేశ్వరరావు, తాడి శ్రీరాంమూర్తి, బుంగ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గా ప్రసాద్ పిలుపునిచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బళ్ళగేటు సెంటర్‌లోని సిఐటియు కార్యాలయం లో మంగళవారం ఏరియా ముఠా జట్టు వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం విత్తనాల ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో దుర్గా ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు విధానాలనకు నిరసనగా ఈ నేల 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పాల్గొని నిరసన ను తెలపాలన్నారు.లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, నూతన మార్కెట్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో ఇరువురు కార్మికులు కొప్పిశెట్టి శ్రీనివాస్, పండు మృతికి సమావేశం తీవ్ర సంతాపం తెలిపింది. అసంఘటిత రంగం లోని కార్మికులు ఈ శ్రమ నమోదు చేయించు కోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ఎవరైనా కార్మికుడు ప్రమాద వశాత్తు మృతి చెందితే బీమా వర్తిస్తుందన్నారు. 2022లో మృతి చెందిన కార్మికులకు ప్రస్తుతం ఇన్సూరెన్స్ మంజూరు కావడం సిఐటియు పోరాట ఫలితమేనన్నారు. ఈ కార్యక్రమంలో రాయుడు వీర్రాజు, వేగురాజు శ్రీనివాసరాజు, అయినా పురపు గవరరాజు, విత్తనాల దుర్గారావు, కొప్పిశెట్టి గణేష్, మాగాపు గోవింద్, దునబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ఉచిత వైద్య శిబిరాల ద్వారా అందించే సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఏ.రాజు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మంగళవారం స్థానిక ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాజమహేంద్రవరానికి చెందిన భాను తేజస్ మల్టీ స్పెషాలిటీస్, రేవతి , డాక్టర్ మోహన్ డయాబెటిక్, గౌతమి నేత్రాలయం, రమా దంత వైద్యశాల వంటి పలు ఆసుపత్రులకు చెందిన వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లోని సుమారు 152 మంది ఉద్యోగులు పాల్గొని ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీపక్, డాక్టర్ పవన్, డాక్టర్ మోహన్, డాక్టర్ విజయ, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బైపాస్ నిర్మాణాన్ని అడ్డుకున్న నిర్వాసితులు

నిర్వాసితులను అదుపులోకి తీసుకుని రోడ్డు నిర్మాణం చేపట్టిన అధికారులు

ప్రజాశక్తి- మామిడికుదురు

పాశర్లపూడిలోని 216వ జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు ఎన్ హెచ్, రెవెన్యూ,పోలీస్ అధికారులు ప్రయత్నించగా మంగళవారం నిర్వాసితులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి ప్రస్తుతం మార్కెట్ ధరకు అనుగుణంగా సెంట్లు లెక్కన కాకుండా గజాల లెక్కన పరిహారం ఇవ్వాలని గత కొంతకాలం నుంచి నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. ఎంతో కాలము నుంచి పోరాటం చేస్తున్న సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల వారు అగ్రహం వ్యక్తం చేశారు. కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీమోహన్, పి.గన్నవరం సిఐ రుద్రరాజు భీమరాజు, నగరం ఎస్ఐ ఎ.చైతన్య కుమార్ల ఆధ్వర్యంలో భారీగా పోలీసులు మోహరించారు. తహశీల్దార్ ‌రణ్య, ఎన్‌హెచ్ ఎఇ ఇ వెంకటరమణలు నిర్వాసితులతో మాట్లాడారు తమకు న్యాయం జరిగే వరకూ పనులు జరగని చ్చేది లేదంటూ సంఘటన స్థలం లో నిర్వాసితులతో పాటు మహిళలు ధర్నా చేశారు. 16 మంది రైతులకు సంబంధిం చి ఎకరా 32 సెంట్లు భూమిని ఇచ్చేందుకు నిర్వాసి తులు నిరాకరిం చారు. దీంతో ఎంతో కాలం నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపో యా యి. ఏడేళ్ల నుంచి పోరాటం చేస్తున్న తమకు అడు గడుగునా అన్యాయం జరుగుతుందని రైతులు చొల్ల ంగి ధర్మరాజు, గెడ్డం గంగాధర్ గేడ్డం లెనిన్, పెచ్చెట్టి చంద్రరావులు అన్నారు. పనులు అడ్డుకున్న నిర్వాస తులు నలుగురిని పోలీసులు అదుపులోని తీసు కుని పోలీస్ స్టేషన్‌కు తరలించి, భారీ బందోబస్తు నడుమ బైపాస్‌రోడ్డు పనులు ప్రారంభించారు.



పాశర్లపూడిలో రోడ్డు నిర్మాణ పనులు అడ్డుకుంటున్న నిర్వాసితులు

66 మందికి చెందిన ఏడు ఎకరాల భూమికి సమస్య

పాశర్లపూడి పరిధిలో బైపాస్ రోడ్డు నిర్మాణానికి 66 మంది రైతులకు చెందిన ఏడెకరాల భూమికి సంబ ంధించి సమస్య ఏర్పడిందన్నారు దీనిలో 10 మంది రైతులు నష్టపరిహారం తీసుకున్నారని, మిగిలిన వారు పరిహారం తీసుకోలేదన్నారు. ఇందులో 16 మంది రైతులకు సంబంధించిన 1.32 ఎకరాల భూ మి ఇచ్చేందుకు నిరాకరించారని అధికారులు తెలిపారు

నిరుద్యోగ యువత కోసమే జాబ్‌మేళా

ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్

ప్రజాశక్తి - రాజోలు

నిరుద్యోగ యువ తకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే జాబేమేళా నిర్వహించినట్లు, ఉద్యోగ అవకాశాలను యువతీ యువకులు సద్వినియోగం చేదుకొవాలని అమలాపురం ఎంపీ హరీష్, మాదుర్, రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. మంగళవారం రాజోలు డిగ్రీ కళాశాల ఆవరణలో వికాస, ఎ1 సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మోళా ను రాజోలు ఎంఎల్ఎ ప్రారంబించారు. ఈ సందర్భంగా అమలాపురం ఎంపీ హరీష్ మాదుర్, రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ లు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడి చదివిస్తున్నారని, అయితే ఉద్యోగ అవకాశాలు లభించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేందుకు కార్పోరేట్ సంస్థలను ఇక్కడకు రప్పించి. ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తు న్నట్లు చెప్పారు. జాబ్ మేళాకు వచ్చిన సంస్థల యాజ మాన్యాలకు ఎంఎల్ఎ ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. రాజో లులో జాబ్ మేళా ఏ ర్పాటుకు సహకరించిన ఎ1 సేవా సమితి అధ్యక్షు డు చెల్లుబోయిన శ్రీనివా స్‌ను అభినందించారు. . జాబ్ మేళాలో నిరుద్యోగులు భారీ స్థాయిలో పాల్గొన్నారు. 60 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. మొత్తం 1200 మంది యువత పాల్గొ నగా 750 మంది ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఈ కార్య క్రమంలో రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.సాయిబాబు, జగడం సత్య నారాయణ, మోకా పార్వతి, దిరిశాల బాలాజీ, చాగంటి స్వామి, పినిశెట్టి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

ఆరోగ్యంపై బాలికలకు అవగాహన అవసరం

ప్రజాశక్తి - రామచంద్రపురం

బాలికలు ఆరోగ్యం, ఆహారం పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని అన్నారు. మండలం లోని వేగాయమ్మపేటలో కిశోర వికాసం అవగాహనా సదస్సు మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అంబటి భవాని మాట్లాడుతూ బాలికలు వేసవికాలం లో సదస్సులకు వచ్చి అవగాహన పెంచుకోవాలని, పిల్లలు మంచి ఆహారం తీసుకొని దఢంగా ఉండాలని, ఆహార అసమతుల్యత వల్ల చిన్న వయస్సులో మెచ్యూర్ అవ్వడం జరుగుతోందన్నారు. ఆహారం లోపాలు లేకుండా చూసుకోవాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలు చెయ్యడం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయి అన్నారు. బాలికలు పరిశుభ్రత గా ఉండాలని ప్రభుత్వ పథకాల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రంలో సిడిపిఓ వి వరహాలక్ష్మీ, సర్పంచ్ తుకారం, సచివాలయ స్టాఫ్ అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు, కిశోర బాలికలు పాల్గొన్నారు



అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న ఎంపిపి భవాని

రహదారుల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత


ప్రజాశక్తి - ముమ్మిడివరం

మారుముల గ్రామీణ ప్రాంతాలకు సైతం మెరుగైన రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మండలం లోని గాడిలంక గ్రామంలో పల్లె పండగ పథకంలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ను మంగళవారం ఎంఎల్ఎ సుబ్బరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం అధిక నిధులు వెచ్చిస్తుందన్నారు. అలాగే అన్నంపల్లి గ్రామంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించెందుకు ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణా కేంద్రాన్ని ఎంఎల్ఎ సుబ్బరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గానికి 10 కుట్టు మిషన్ సెంటర్ లను మంజూరు చేసిందని, మహిళలు టైలరింగ్ లో శిక్షణ పొంది స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సుమారు 90 రోజుల శిక్షణాలో కనీసం 70 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న వారికే ఉచితంగా కుట్టు మిషన్ అందిస్తున్నారని అన్నారు. అనంతరం నగర పంచాయతీ పరిధిలో సుమారు రూ.1కోటి 68 లక్షల వ్యయంతో నిర్మించిన కొండాలమ్మ చింత, బాలయోగి పేట సిసి రోడ్డును, 15వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి రూ.56.25లక్షలతో నిర్మించిన పలు సిసి రోడ్లును ఎంఎల్ఎ సుబ్బరాజు, ఎంపి హరీష్ మాధుర్ లు కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి కోలా గంగా భవాని, జడ్‌పిటిసి సభ్యుడు కుడిపూడి శివ శంకరరావు, మాజి ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, అర్ధాని శ్రీనివాస రావు, గొలకోటి దొరబాబు, దొమ్మేటి రమణ కుమార్,ములపర్తి బాలకృష్ణ, దాట్ల పథ్వి, తాడి నరసింహరావు, గొల్లపల్లి గోపి, అడబాల సతీష్ కుమార్,దివి మహాలక్ష్మి, మెండి కమల, కుడిపూడి మల్లేశ్వరి,నగర పంచాయతీ కమిషనర్ రవి వర్మ, ఎఇ పివి.సుధాకర్ పంచాయతీ రాజ్ ఇన్‌ఛార్జి డిఇ పివి శ్రీనివాస్, కుట్టు శిక్షణ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కె.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంఎల్ఎ సుబ్బరాజు, ఎంపీ హరీష్

కార్టూ'నిజం'



కులగణనతో ఎవరికి లాభం?

అప్రకటిత విద్యుత్ కోతలతో ఇబ్బందులు

దళిత హక్కుల పోరాట సమిత నాయకులు

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్ కోతలవల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దళిత హక్కుల పోరాట సమితి నాయకులన్నారు. ఈ మేరకు రాజోలు నియోజకవర్గంలో ఈ వేసవికాలంలో అప్రకటిత విద్యుత్ కోతలను నిలుపుదల చేయ్యాలని కోరుతూ మంగళవారం డిహెచ్‌పిఎస్ నాయకులతో పాటుగా ప్రజా సంఘాల నాయకులు రాజోలు డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిహెచ్‌పిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు దేవ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో విద్యుత్ శాఖాధికారుల్లో జవాబుదారీతనం కొరవడిందన్నారు. ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయడంలేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి నివాసీతా ప్రాంతాల్లో విద్యుత్ కోతలు ఎక్కువైయాయని, విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఎస్‌సి, ఎస్‌టి వర్గాలపై వివక్షత కొనసాగుతుందని దేవ రాజేంద్రప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాల నివసిస్తున్న ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫర్లు వేయాలని, జవాబుదారీతనం కొరవడిన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని దేవ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. ఆక్వా సాగుకు విద్యుత్ కోతలు ఉండకుండా, గృహ వినియోగ దారులకే విద్యుత్ కోతలు విధించడం విద్యుత్ శాఖ అధికారులకు సబబు కాదని దేవ రాజేంద్రప్రసాద్ అన్నారు. విద్యుత్ కోతలను అరికట్టేందుకు ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా దేవ రాజేంద్రప్రసాద్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నల్లి బుజ్జిబాబు, పుల్లేళ్ళ ఆనంద్, చిలకపాటి శ్రీధర్, యేలుమర్తి వెంకట్, బత్తుల మురళీకృష్ణ, తెన్నేటి శ్రీను పలువురు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆక్వా అక్రమ చెరువు పనుల అడ్డగింత

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలోని పల్లంకూరు పంచాయతీ పరిధిలోని విత్తనాల వారి కాలువ గట్టు సమీపంలో రొయ్యల చెరువు అక్రమ తవ్వకాన్ని గ్రామస్తులు మంగళవారం అడ్డుకున్నారు. దీంతో ఇక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో మంచినీటి నిలువ కోసం చెరువు తవ్వుతామని చెప్పి చెరువు తవ్వేశారని, ఇప్పుడు దీనిని రొయ్యల చెరువుగా మార్చేందుకు కొంతమంది తవ్వకాలు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు. సుమారు 80 కుటుంబాలకు చెందిన ప్రజలు ఇక్కడ నివాసం ఉంటున్నారని రొయ్యల చెరువు తవ్వితే తాము భవిష్యత్తులో ఇబ్బందులు పడతామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రొయ్యల చెరువుల అక్రమ తవ్వకాలపై దృష్టి నిలిపి పనులు నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేకపోతే ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.



విత్తనాలవారి కాలువ గట్టు సమీపంలో రొయ్యల చెరువు తవ్వకాన్ని అడ్డుకున్న గ్రామస్తులు

నేరాలు ఘోరాలు

గోదావరిలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం


దాసరి సాయిరామ్(ఫైల్)


మెండెం రాంబాబు(ఫైల్)

మండలంలోని కేదార్లంక శివారు వీధి వారి లంకలో మంగళవారం గోదావరి నదిలో స్నానానికి దిగి ప్రమాదవశాత్తు ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండపేటకు చెందిన దాసరి సాయిరాం(28), మెండెం రాంబాబు(30) వీధి వారి లంకలో ధమ్మపల్లిని దర్శించుకునేందుకు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి వచ్చారు. అనంతరం వీధి వారి లంక వద్ద గోదావరి నదిలో స్నానానికి దిగారు. ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు. మండపేట రూరల్ సిఐ పెద్దిరాజు, అంగర ఎస్ఐ రవికుమార్, సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. సాయిరాం, రాంబాబు మృతదేహాలను వెలికి తీశారు. విఆర్ఒ వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వాసుపత్రికి తరలించామని ఎస్ఐ తెలిపారు. వీరిలో సాయిరామ్‌కు వివాహం అయ్యింది.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడి గ్రామ శివారున పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో ఎస్.పైడిపాల గ్రామానికి చెందిన చింత శ్రీను 60 లీటర్ల నాటు సారాను తరలిస్తూ పట్టు పడ్డాడు. అతని నుంచి సారాను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి తుని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

అత్యాచార యత్నం కేసులో వ్యక్తికి రిమాండ్

ప్రజాశక్తి-గోపాలపురం

అత్యాచార యత్నం కేసులో వ్యక్తికి రిమాండ్ విధించారని ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు వెంకటేష్ ఈనెల 5వ తేదీ మధ్యాహ్నం 12.30 గం.ల సమయంలో అదే గ్రామంలో ఉన్న ఒక వివాహితపై అత్యాచారయత్నం చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు వెంకటేష్‌ను అరెస్టు చేసి కొవ్వూరు కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. నిందితునికి 14 రోజుల పాటు న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని మంగళవారం హైదరాబాద్‌కు చెందిన ఘంట ఆదిత్య కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి నిత్యాన్నదాన నిధికి రూ.10,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సత్యనారాయణ రాజు తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.

11న పట్టణంలో జాబ్ మేళా

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని ఉపాధిభవన్ లో ఈనెల 11న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ జాబ్ మేళాకు టెన్త్ ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా చదివిన 18 నుండి 26 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. వివరాలకు సెల్: 95154 81671 లో సంప్రదించాలన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం


ప్రజాశక్తి - ముమ్మిడివరం

ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదం చేస్తాయని ఎంపి హరీష్, ఎంఎల్ఎ సుబ్బరాజు అన్నారు. నగర పంచాయతీ కార్యాలయం పరిధిలో స్థానికంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం స్థానిక ఎంఎల్ఎ సుబ్బరాజుతో కలిసి ఎంపి హరీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు అన్నారు. అదే విధంగా వేసవి తీవ్రత దృష్టిలో ఉంచుకుని మారుమూల గ్రామాలకు సైతం తాగునీరు సక్రమంగా సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకర్‌ను జెండా ఊపి ఎంపి హరీష్, ఎంఎల్ఎ సుబ్బరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ అధికారులు, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిత్రకారుడు రాముకు రాష్ట్ర స్థాయి బహుమతి ఎంపిక

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

వ్యంగ్య చిత్రకారుడు తలిశెట్టి రామారావు జయంతిని పురస్కరించుకుని తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సందర్భంగా హాస్యానందం మాసపత్రిక కార్టూన్ పోటీ-2025 నిర్వహించారు. ఈ పోటీల్లో అమలాపురం రూరల్ బండారులంక గ్రామానికి చెందిన వ్యంగ్య చిత్రకారుడు మాడా గీసిన ఆలోచనాత్మకమైన కార్టూన్ విశిష్ట బహుమతికి ఎంపికైంది. ఈ సమాచారాన్ని రాము హాస్యానందం సంపాదకుని ద్వారా మంగళవారం అందుకున్నారు. మే 20న హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో విశిష్ట బహుమతి పురస్కారాన్ని కార్టూనిస్ట్ రాము అందుకుంటారు. ఈ సందర్భంగా రాముని పలువురు అభినందించారు.


విశిష్ట బహుమతి పొందిన రాము కార్టూన్

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సమీక్ష


అధికారులతో మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కమిటీ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ ఎన్.రాజకుమారి అధ్యక్షతన మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్ కు అవకతవకలకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని నిర్వహణ కమిటీ సభ్యులను ఆదేశించారు. ఈనెల 12 వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పబ్లిక్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరానికి సంబంధించి ఉదయం 9 నుంచి 12 గంటల వరకు 30 పరీక్షా కేంద్రాలలోనూ, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సర ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు 17 పరీక్ష కేంద్రాల్లోనూ నిర్వహించాలని సూచించారు. ప్రథమ సంవత్సర సప్లమెంటరీ పరీక్షలను రాసేందుకు జిల్లా వ్యాప్తంగా 10,519 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి పరీక్షలు రాసేందుకు 3,719 మంది విద్యార్థులు వెరసి 14,238 మంది విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా సప్లమెంటరీ పరీక్షలు రాయనున్నారని ఆమె స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వనము సోమశేఖర రావు, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు హైపవర్ కమిటీ సభ్యులు లక్ష్మణరావు, కె. శ్రీనివాసరావు, డిఎంహెచ్ఒ డాక్టర్ దుర్గారావు దొర, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

75 శాతం నోటు పుస్తకాల సరఫరా

ప్రజాశక్తి - మామిడికుదురు

జిల్లాలో 22 మండలాలకు 2025 - 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి 75 శాతం నోటు పుస్తకాలు సరఫరా చేశామని సమగ్ర శిక్ష సిఎంఒ బివి.సుబ్రహ్మణ్యం తెలిపారు లూటుకుర్రు హైస్కూల్లో ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. టీం సభ్యులతో మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పథకంలో భాగంగా బొమ్మూరు కేంద్రం నుంచి టెస్ట్ బుక్స్ తో పాటు వర్క్ బుక్స్ ను కూడా సరఫరా చేశామన్నారు. మిగిలిన 25 శాతం పుస్తకాలు కూడా సరఫరాచేస్తామన్నారు ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీనారాయణ, మోకా వెంకన్నబాబు, సిఆర్‌పిలు, పిటిఐలు, ఎఐఆర్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు


ఎంపికైన జట్లతో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రవర్తి

బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి- రామచంద్రపురం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రామచంద్రపురం సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 5న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సబ్ జూనియర్స్ బాలబాలికల ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎంపికలకు 118 మంది బాలురు 86 మంది బాలికలు పాల్గొన్నారు. వీరిలో 24 మంది బాలురిని 24 మంది బాలికల క్రీడాకారుల ఎంపిక చేశారు. వీరిలో ప్రతిభ కనబరిచిన బాలికల జట్టుకు 12 మందిని బాలుర జట్టుకు 12 మందిని ఎంపిక చేస్తారు. ఎంపిక చేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ జట్లు రాష్ట్రస్థాయి 10వ సబ్ జూనియర్స్ బాస్కెట్‌బాల్ పోటీలలో పాల్గొంటారని అసోసియేషన్ అధ్యక్షులు గన్నమని చక్రవర్తి తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు చిత్తూరులో జరిగే పోటీల్లో ఈ జట్లు పాల్గొంటాయని చక్రవర్తి వివరించారు.

యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి రక్తదానం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ర్యాలి శివారు బుల్లియ్యరేవు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు, యుటిఎఫ్ మండల ప్రధానకార్యదర్శి చంద్రమళ్ళ సుధాకరబాబు మంగళవారం రక్తదానం చేశారు. ఆలమూరు మండలం చింతలూరు గ్రామానికి చెందిన ఆరు సంవత్సరాల బాలుడు జస్విన్‌కు క్యాన్సర్ చికిత్స నిమిత్తం ఆయన రక్తదానం చేశారు. బాలుడికి ప్లేట్లెట్స్ తగ్గిపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఉపాధ్యాయుడు సుధాకర్ బాబు రక్తదానం చేశారు.

విద్యార్థులకు అపార్ తప్పనిసరి

ప్రజాశక్తి - రావులపాలెం

ప్రతీ విద్యార్థికి అపార్ ఐడి, యుడైస్ ప్లస్, ప్రొగ్రెషన్ యాక్టివిటి తప్పనిసరిగా చేయించాలని ప్రయివేట్ పాఠశాలల వారికి జిల్లా విద్యాశాఖ అధికారి డా.సలీం బాషా తెలియజేశారు. మండలంలో గల ప్రయివేటు పాఠశాలలను మంగళవారం డిఇఒ డాక్టర్ సలీం బాషా సందర్శించి రికార్డులు పరిశీలించారు. తప్పనిసరిగా ప్రతీ విద్యార్థికి యుపిపిఎ, అపార్ ఐడి అందరికీ క్రియేట్ చేయాలని, ప్రతీ ప్రయివేటు పాఠశాల సిఎస్ఇ లాగిన్ లో ఫార్మ్1 పూర్తి చేయాలని, 12(1) సి లో భాగముగా 25 శాతం ఉచిత సీట్లు కేటాయింపులో సహకరించాలని తెలియజేశారు. ఈసందర్భంగా శ్రీ చైతన్య, నారాయణ, శ్రీ వాగ్దేవి, శ్రీ వివేకానంద, శ్రీ సూర్యస్ బ్లూమింగ్ బడ్స్ పాఠశాలలను సందర్శించి , రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈతకోట పంచాయతీ పరిధిలో నున్న శ్రీ సూర్యస్ బ్లూమింగ్ బడ్స్ స్కూల్ , ఒకప్పుడు లిటిల్ ఫ్లవర్ స్కూల్ గా రావులపాడు గ్రామంలో ఉండేదని ప్రస్తుతము పాఠశాల నిర్వాహకులు తెలియజేశారు. అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవలసిందిగా డిఇఒ ఆదేశించారు.ఈకార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం ఎడి, సూపరింటెండెంట్, ఎంఇఒ బి.శ్రీనివాస రాజు పాల్గొన్నారు.

పళ్లాలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కొత్తపేట

వానపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పళ్లాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ పోస్టర్‌ను కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 11న చిన్న జాగరం, 12న పెద్ద జాగరం, 13న తీర్థం అనంతరం సిరివండి ఉత్సవము నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.అలాగే నెల రోజులు తీర్థం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో వానపల్లి సర్పంచ్ పల్లి భీమారావు మద్దింశెట్టి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న మాల మహానాడు నాయకులు

మహా రణభేరిని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

-మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు జయంతి సందర్భంగా ఈ నెల 12న కాకినాడలో నిర్వహించే మాలల మహా రణభేరి సభను విజయవంతం చేయాలని మాల మహానాడు పిలుపునిచ్చింది.ఈ మేరకు ఉప్పలగుప్తం బాలయోగి పార్కు లో మంగళవారం మాల మహానాడు మండల అధ్యక్షుడు కొంకి వెంకటబాబ్జి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎస్‌సి రిజర్వేషన్లను ఆర్టికల్ 341 ప్రకారం విడదీసే హక్కు లేకపోయినప్పటికీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అత్యుత్సాహంతో పనిచేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వాలు ఎస్ సి వర్గీకరణను ఆర్డినెన్స్ రూపంలో తీసుకువచ్చి ఎస్‌సిలను విభజించి పాలించే విధానానికి తెర లేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కుట్రను మాలలు అర్థం చేసుకుని అందరూ కలిసి తిప్పి కొడదామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న మాలల మహా రణభేరి విజయవంతం చేయాలన్నారు. .ఈ సందర్భంగా చలో కాకినాడ మాలల మహా రణభేరి కరపత్రాలను వారు విడుదల చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జల్లి శ్రీనివాస్, మాలల జెఏసి మండల కన్వీనర్ కుంచే బాబులు, మాల మహానాడు నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు, పోలినాటి వెంకటేశ్వరరావు, అయితాబత్తుల సువర్ణ రాజు, దేవరపల్లి రాంబాబు, చేటకాయల బాలయోగి, గెద్దాడ బుద్ధరాజు, మాదే విజయ్, యలమంచిలి బాలరాజు, మెండి డేవిడ్ అంబేద్కర్, కుంచే అర్జున్, మెట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.


చొప్పెల్ల పిహెచ్‌సి వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

నల్లబ్యాడ్జీలతో ఆరోగ్య సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆరోగ్య సిబ్బంది మంగళవారం నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ క్లీనిక్)లో మల్టీలెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్‌ఒలు ఇటీవల నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా తమ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు హేళనగా మాట్లాడారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయా పిహెచ్‌సిల్లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్న భోజన సమయంలో ఆయా పిహెచ్‌సిల వద్ద చేపట్టిన ఆందోళనలో సిహెచ్‌ఒలు ఆరోగ్య సిబ్బందిపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సుదీర్ఘకాలంగా అనేక కష్టనష్టాలను అనుభవిస్తూ సేవలందిస్తున్న ఆరోగ్య సిబ్బందిపై సిహెచ్‌ఒలు చేసిన వ్యాఖ్యలు వైద్యారోగ్యశాఖను అవమానించడమేనన్నారు. ఉద్యోగులందరూ తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం పోరాటం చేయడం సమంజసమేనన్నారు. అయితే సహచర సీనియర్ ఉద్యోగులను అవహేళన చేసి అమానించే విధంగా అభిప్రాయాలను వ్యక్తం చేయడం భావ్యం కాదని వ్యాఖ్యానించారు. సిహెచ్‌ఒ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపిహెచ్ఇఒ కె.జ్యోతికుమార్, సూపర్‌వైజర్లు పి.శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, పి,ఉమ, ఆర్,బాలామణి తదితరులు పాల్గొన్నారు.

బౌద్ధ ఉత్సవాల కరపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - మామిడికుదురు

బుద్ధ పౌర్ణమి సందర్భంగా ఈ నెల 17,18 తేదీ లలో ఆదుర్రు బౌద్ధ స్తూపం ప్రాంగణలో బౌద్ధ సాంస్కృతిక ఉత్సవాల కరపత్రిక ను బుద్ధ విహార్ ట్రస్ట్ మంగళవారం ఆదుర్రులో ఆవిష్కరించారు. 17న థాయిలాండ్ మినిస్ట్రీస్ సమర్పించిన బుద్ధుని కాంస్య విగ్రహం ప్రతిష్ట, తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. 18న దమ్మ సందేశాలు, దమ్మగీతాల ఆలాపన ఉంటుందన్నారు ఆదుర్రు బౌద్ధ స్తూపం నందు బుద్ధ విహార ట్రస్ట్ అధ్యక్షులు ఎస్ఎస్ఆర్ భూపతి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మట్ట వెంకట్రావు,పెనుమాల సుధీర్, తాడి సురేష్,బల్ల శ్రీనివాసరావు, రావి విజయ్,మాగాపు ఈశ్వరరావు, గిడ్ల మల్లేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

రిజిస్టర్డ్ ఫార్మసీ లైసెన్స్ తాలూకా పాసుబుక్ పడిపోయినది

కాకినాడ జిల్లా, తుని, 24వ వార్డు, గవరపేటకి చెందిన పిల్లానం గణేష్, S/o. శ్రీనివాసరావు, వయస్సు 35 సం॥లు, BC (D), నేను నా ఇంటి నుండి డ్రగ్ ఇన్‌స్పెక్టర్ గారి ఆఫీసుకు వెళ్తుండగా ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్‌లో లైసెన్స్ నెంబర్ 59922/A2 రిజిస్ట్రేషన్ కలిగిన లైసెన్స్ పాస్‌బుక్ నెంబర్ 54700 నా ద్విచక్ర వాహనం నుండి మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కావున నా యొక్క రిజిస్టర్డ్ ఫార్మసీ కౌన్సిల్ పాస్‌బుక్ దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి అందచేయగలరు.

అడ్రస్: పిల్లానం గణేష్
S/o. శ్రీనివాసరావు, #6-45-8/A,
గవరపేట, నూకాలమ్మ పుంత రోడ్, తుని
పిన్: 533401, సెల్: 8328033364

డాక్యుమెంట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం వాడ్రేవుపల్లి గ్రామ కాపురస్తులు గటిగంటి సుబ్బరత్నకుమార్, S/o. సుబ్రహ్మణ్యేశ్వరరావు గారికి చెందిన ఒరిజినల్ దస్తావేజు కనబడుటలేదు. దస్తావేజు నెంబర్ 922/2005, సర్వే నెంబర్ 88/1 గల య.0.60 సెంట్ల పల్లపు భూమికి సంబంధించిన దస్తావేజు జిరాక్స్ నిమిత్తం చాకలి పాలెం సెంటర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రసు అందజేయగలరు.

గటిగంటి సుబ్బరత్నకుమార్
వాడ్రేవుపల్లి, పి.గన్నవరం మండలం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ : 7036265119

In the Court of the Hon'ble Junior Civil Judge at Pithapuram O.S. No. 189/2022

Between:
Padala Sri Venkata Rama Reddy ...*Plaintiff*
AND
Rayavarapu Badri Vishalakshi ...*Defendant*

To:
Rayavarapu Badri Vishalakshi, W/o. Seetharamanjaneyulu, R/o. D.No. 7-9-5, Ramarao peta, Kakinada Urban, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 16-6-2025 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

A.KASI VISWANADHA REDDY
Advocate, Pithapuram
Cell: 9849519719

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం O.S. No. 277/2023

Between:
Sammangi Satish, S/o. Simhachalam, aged 34 years, Business, D.No. 17-31-13/A, Lalitha Nagar, Rajamahendravaram. ...*Plaintiff*
AND
Kamila Satya Sadguru Praveen, S/o. Kali Prasada Rao, C/o. Dholapudi Suryanarayana Rao, aged 39 years, Business, resident of D.No. 1-36, Near Mutyalamma Temple, P.Mallavaram, Yanam. ...*Defendant*

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 12-05-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.వి.వి.త్రినాద్
రాజమండ్రి 06-5-25 అడ్వకేట్, రాజమండ్రి సెల్: 9246656576

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన వైసిపి శ్రేణులు

ప్రజాశక్తి - అయినవిల్లి


సిరిపల్లి తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాసరావు పార్టీ శ్రేణులు

వైసిపి పి.గన్నవరం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని సిరిపల్లి గ్రామంలో మంగళవారం అకాల వర్షాలకు తడిచిన ధాన్యాన్ని మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం ప్రభుత్వ నిర్దేశించిన మద్దతు ధర ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి తడిసిన ధాన్యాన్ని గుర్తించి తగిన విధాల ప్రకారం కొనుగోలు చేయాలని లేకుంటే నిరాహారదీక్షకు పూనుకుంటామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కూడుపూడి విద్యాసాగర్, ఎంపిటిసి సభ్యులు యడ్ల కిరణ్ బాబు, గుత్తుల నాగబాబు, చల్లాబత్తుల శ్రీను, మట్టపర్తి రామారావు, మేడిశెట్టి శ్రీను, కడలి భూపతి, తోరం గౌతమ్,కుసుమ రమణ, రెడ్డి గనిరాజు, చెట్ల రామారావు, కడలి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని పి గన్నవరం నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్ఎ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరి దేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొగలికుదురులో మంగళవారం కో-ఆర్డినేటర్ గన్నవరపు ఆధ్వర్యంలో వైసిపి బృందం అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని, టార్గెట్లు అయిపోయాయని, అధికారులు ధాన్యం కొనడం లేదని రైతులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, గోనెపాటి రాజబాబు, గుబ్బల శీనులు విన్నవించారు ఈ కార్యక్రమంలో తులా గోపాలకృష్ణ, మద్దాల ప్రభాకర్, జక్కంపూడి వాసు, విత్తనాల శేఖర్, నెల్లి దుర్గ ప్రసాద్, కొల్లాబత్తుల మధుహసన్ తదితరులు పాల్గొన్నారు.


సాయం అందజేస్తున్న కామన్ మ్యాన్ సేవాదళ్ టీమ్

బాధితునికి రూ.10 వేల సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి కామన్ మ్యాన్ సేవా దళ్ ఆర్థిక సాయం మంగళవారం అందించింది. వానపల్లి శివారు అద్దంకి వారి లంక గ్రామానికి చెందిన మానేపల్లి కార్తీక్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. అతనికి కిడ్నీ మార్పిడి చేయాలని వైద్యులు సూచించారు. కిడ్నీ మార్పిడికి తన తల్లి ముందు కొచ్చింది. కానీ అధికంగా ఖర్చుతో కావడంతో దాతలు సాయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ విషయం కామన్ మ్యాన్ సేవా దళ్ టీమ్ సభ్యులు దృష్టికి వచ్చింది. వారు కార్తీక్ వైద్య చికిత్స కోసం రూ.10 వేల అందించారు. కార్యక్రమంలో బొక్కా దుర్గాప్రసాద్, వక్క పట్ల చంద్రశేఖర్, దాకరపు నాగేంద్ర, కముజు శ్రీను, చిల్లి కుమార్, కె.వం ప్రసాద్, అనేం రాజు, బి. పల్లంశెట్టి,పెండెం ప్రసాద్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MALASANI V.V.S.S.V.PRASAD MURTHY, S/o. Nukaraju, D.No. 28-2-2, Venkateswara Matam Veedhi, Devichowk, Rajahmundry, E.G. District, A.P., PIN: 533101, I have changed my name from **MALASANI VEERA VENKATA SATYA SURYA VARA PRASADA MURTY** (Old Name) to **MALASANI V.V.S.S.V. PRASAD MURTHY** (New Name). Henceforth Iam being called **MALASANI V.V.S.S.V.PRASAD MURTHY,** S/o. Nukaraju, for all purpose.

పేరు మార్పు

I, కుడుపూడి మోహన దుగ్ర ప్రసాద్ తండ్రి: కుడుపూడి గంగిశెట్టి, D.No. 2-49, గాజులగుంట, ముంగండపాలెం, పి.గన్నవరం మండలం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్:533214 నుండి నా పేరు **మోహన దుగ్ర ప్రసాద్** నుండి మార్చబడింది. **మోహన దుగ్ర ప్రసాద్** (పాత పేరు) నుండి **కుడుపూడి మోహన దుర్గా ప్రసాద్** (కొత్త పేరు). ఇకపై నాపేరు **కుడుపూడి మోహన దుర్గా ప్రసాద్, S/o.** గంగిశెట్టి అని పిలుస్తారు. అన్ని ప్రయోజనాల కోసం.

కౌలు హక్కు బహిరంగ వేలంపాట ప్రకటన

కాకినాడ జిల్లా, పెద్దాపురం పట్టణం, ఎల్విన్‌పేటలో గల శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానము తాలూకు పెద్దాపురంలో మెరక పల్లం భూములకు 2025-26 నుండి 2027-28 సం॥ల వరకు అనగా మూడు సంవత్సరముల కాలపరిమితికి కౌలుహక్కు బహిరంగ వేలంపాట ది. 21-5-2025 మధ్యాహ్నం 11-00 గంటల నుండి గ్రూపు దేవాలయముల కార్యాలయము, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం ఆవరణ, పెద్దాపురం నందు దేవదాయ, ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలంపాటలు నిర్వహించబడును.

షెడ్యూలు

వ.నెం.	సర్వే నెం.	విస్తీర్ణం య.ట్లు	భూమి స్వభావం	భూమిఉన్న గ్రామం	కౌలు కాలపరిమితి	ధరావత్తు (రూ.)
1	864/4	0-71	మెరక	పెద్దాపురం	2025-26 నుండి 2027-28	10,000/-
	865/3	2-19	పల్లం	పెద్దాపురం	2025-26 నుండి 2027-28	
	మొత్తం	**2-90**				

పాట ముఖ్య షరతులు

1. ఈ వేలం పాట జి.ఒ.ఎం.ఎస్. నెం. 379 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) డిపార్టుమెంట్ ది 11-3-2003 ఉత్తర్వులను అనుసరించి దేవదాయశాఖ అధికారుల ఆమోదమునకు లోబడి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే నిర్వహించబడును.
2. బహిరంగ వేలంపాటలో పాల్గొనదలచినవారు పైన పేర్కొనబడిన ధరావత్తు సొమ్ము చెల్లించి మరియు తన నిర్దిష్టమైన స్థిరాస్తికి సంబంధించిన సాల్వెన్సీ సర్టిఫికెట్ రెవెన్యూ అధికారుల వద్ద నుండి పొంది, పాట సమయమున చూపించవలెను.
3. హెచ్చుపాటదారుని పేర పాట కొట్టివేసిన వెంటనే పాట ఒక సంవత్సరం మక్తా చెల్లించవలెను.
4. దేవస్థానమునకు బకాయి ఉన్నవారు, ఇతర లావాదేవీలు ఉన్నవారు పాటలో పాల్గొనుటకు అర్హులు కారు.
5. ఏ కారణము తెలుపకయే పాటను నిలిపివేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారికి పూర్తి అధికారము కలదు.

ఇతర పాట షరతులు, వివరములు తెలుసుకొనగోరువారు దేవస్థానం కార్యాలయం పనిచేయు వేళలలో సంప్రదించవలెను.

గమనిక: ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీ తప్పనిసరిగా తీసుకురావలెను.

పెద్దాపురం
తేది.6-5-2025

ఇట్లు: **అర్చక & సింగిల్ ట్రస్టీ**
శ్రీసీతారామస్వామివారి దేవస్థానం (చినభద్రాద్రి)
ఎల్విన్‌పేట, పెద్దాపురం - 94404 60951

CHANGE OF NAME

I., KUDUPUDI MOHANA DUGRA PRASAD, S/o. KUDUPUDI GANGISETTI, D. No. 2-49, Gagulagunta, Mungandapalem, P.Gannavaram Mandal, Dr. B.R.Ambedkar Konaseema District, PIN: 533214. I have changed my name from **KUDUPUDI MOHANA DUGRA PRASAD** (Old Name) to **KUDUPUDI MOHANA DURGA PRASAD** (New Name). Hence forth Iam being called **KUDUPUDI MOHANA DURGA PRASAD** S/o. KUDUPUDI GANGISETTI, for all purposes.

పుట్టిన తేదీ ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను, నరసింహదేవర ముత్యాలరావు, తండ్రి రాజారావు, తల్లి వెంకట రత్నమ్మ, ఇంటి నెం.1-77, శివాలయం వీధి, వెలగదుర్రు, ఉండ్రాజవరం మం, తూ.గో.జిల్లాకు చెందిన దంపతులకు 4-11-1959వ సంవత్సరంలో 5వ కుమారుడిగా జన్మించి ఉన్నాను. ఈ తేదీ నా యొక్క పదవ తరగతి మార్కుల మెమో ననుసరించి ధ్రువీకరించబడినది. కావున నా జనన తేదీ ధ్రువీకరణపై ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలున్నా నేటి నుండి 7 రోజులు లోపుగా కొవ్వూరు ఆర్డీవో, ఉండ్రాజవరం తహసిల్దార్, వెలగదుర్రు గ్రామపంచాయతీ కి గాని తెలియజేయగలరు.

నరసింహదేవర ముత్యాలరావు
S/o. రాజారావు, ఇంటి నెం.1-77, శివాలయం వీధి,
వెలగదుర్రు, ఉండ్రాజవరం మం, తూ.గో జిల్లా.
సెల్. 9789918159

IN THE COURT OF THE 2nd ADDITIONAL CIVIL JUDGE (Senior Division), KAKINADA
I.A.No.290/2024, I.A.No.195/2025 I.A.No.196/2025, I.A. No.197/2025 in A.S. No.100/2014

Between:
Santapu Nookaratnam & another ...Petitioners
and
Bathina Apparao & others ...Respondents

R-19: Manyalli Srikrishna Veera Venkata Satyanarayana, S/o. Adinarayana, aged 50 yrs, Business, D.No.1-70, Main Road, Sandipudi Village, Alamuru Mandal.
R-20: Manyalli Nagamani, D/o. Adinarayana, aged 45 yrs, D.No.1-70, Main Road, Sandipudi Village, Alamuru Mandal.

పై నెంబరు కేసులో I.A.No.290/2024, I.A.No.195/2025, I.A.No.196/2025, I.A. No.197/2025 శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక అందుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం ది.**09-05-2025** సం॥రం తేదీన ఉదయం గం॥ **10.30** ని॥లకు శ్రీ కోర్టువారి ఎదుట హాజరు కావలెను. అట్లు మీరు హాజరు కానిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

పిల్లి శ్రీనివాసగౌడ్
A.V.CH.S.S.మూర్తి
అడ్వకేట్స్, కాకినాడ, సెల్: 9848338335

నోటీసు

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సమస్యల పరిష్కార కమీషన్ విజయవాడలో
F.A. No. 36 / 2025
(తూర్పు గోదావరి జిల్లా వినియోగదారుల ఫోరమ్ రాజమహేంద్రవరం వారి ఫైలు)

బిట్వీన్:
మెస్సర్స్ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్, రిప్ బై ఇట్స్ డివిజనల్ మేనేజర్ రాజమహేంద్రవరం ...అప్పీలెంట్
మరియు
మెస్సర్స్ కనకదుర్గా టెక్స్‌టైల్స్ రిప్ బై ఇట్స్ ప్రొప్రైటర్ ములకల ఆనంద్@ఆనందరావు వగైరాలు ...రెస్పాండెంట్స్

టు,
ఆర్-1: మెస్సర్స్ కనకదుర్గా టెక్స్‌టైల్స్ రిప్ బై ఇట్స్ ప్రొప్రైటర్ ములకల ఆనంద్@ఆనందరావు, తండ్రి. రామారావు.
ఆర్-2: మెస్సర్స్ శ్రీదుర్గాహోమ్ డెకార్స్ రిప్ బై ఇట్స్ ప్రొప్రైటర్ ములకల రజని, భర్త.ఆనంద్@ఆనందరావు. ఇరువురి నివాసం డోర్.నెం.46-13-9, దనవాయిపేట, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా.
ఆర్-3: పంజాబ్ నేషనల్ బ్యాంకు రిప్.బై ఇట్స్ చీఫ్ మేనేజర్ ఇన్నిస్‌పేట బ్రాంచ్, రాజమహేంద్రవరం, తూ.గో. జిల్లా.

పైనెంబరు అప్పీలు పిటీషన్‌లో రెస్పాండెంట్స్ అయిన మీకు పైస్టేట్ కమీషన్ వారి ద్వారా, నోటీసు పంపినను మీకు ముట్టనందున మీకు ఈపేపర్ ప్రకటన ద్వారా నోటీసు చేయవలసినదిగా స్టేట్‌కమీషన్ వారు ఆర్డరువేస్తూ ది.**19-05-2025**కి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉ॥గం॥ 10-30ని॥లకు** మీరు స్వయంగాగాని లేక మీ అడ్వకేటు ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.**19-05-2025**

వి.కృష్ణానంద్, అప్పిలెంట్ తరపు న్యాయవాది
బ్రాడీపేట, గుంటూరు.సెల్: 9849273343

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.1882/2023, I.A.No.1883/2023 I.A.No.1884/2023, I.A.No.1885/2023 I.A.No.1886/2023, I.A.No.1887/2023 I.A.No.1888/2023, I.A.No.1889/2023 F.D.I.A. No.26/2023 in O.S. No.649/2016

Between:
Guttula Suryarao ...Petitioner/Plaintiff
and
Guttula Srinivas Rao & others ...Respondents/Defendants

R-10: Pilli Devi, W/o. Lovababu, aged 30 yrs., House Wife, D.No.1-144, Madhavapatnam.
R-11: Pilli Bujji, D/o. Lovababu, aged 5 yrs., Student, D.No.1-144, Madhavapatnam.
R-12: Pilli Chinni, D/o. Lovababu, aged 3 yrs., D.No.1-144, Madhavapatnam (11 & 12 Respondents being Minors rep. by Mother Gaurdian as 10th Respondent).

పై నెంబరు కేసులో I.A.No.1882/2023, I.A.No.1883/2023, I.A.No.1884/2023, I.A.No.1885/2023, I.A.No.1886/2023, I.A.No.1887/2023, I.A.No.1888/2023, I.A.No.1889/2023, F.D.I.A. No.26/2023 శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక తప్పించుకుని తిరుగుచున్నారు. మీ హాజరు నిమిత్తం ది.**08-05-2025** సం॥రం తేదీన ఉదయం గం॥ **10.30** ని॥లకు వాయిదా అయి ఉన్నది. ఆరోజు మీరు శ్రీ కోర్టువారి ఎదుట హాజరు కావలెను. అట్లు మీరు హాజరు కానిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

A.V.CH.S.S.మూర్తి, అడ్వకేట్
67-3-13ఎ, అశోక్‌నగర్, కాకినాడ
సెల్: 9848338335